

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శనివారం | 9 | మే | 2026 ◆ పేజీలు : 6

# మంత్రి తుమ్మల రాజకీయ ఘట్టానికి 40 ఏండ్లు

- అభివృద్ధే ఆయన నైజం... ప్రజలే ఆయన బలం.. ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి మే 08 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయన రాజకీయ ఘట్టానికి 40 సంవత్సరాలు పూర్తి కావడంతో,స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తుమ్మల యుగంధర్ హాజరైనారు. ముందుగా కేక్ కట్ చేసి ఆయనకు రాజకీయ అభినందనలు తెలియజేశారు. అనంతరం తుమ్మల యుగంధర్, మట్టా దయానంద్, ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ ఆనాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో స్వర్గీయ ఎన్టీ రామారావు టైం లో

మిగతా 2 లో...

# మొక్కజొన్న రైతులకు తప్పని తిప్పలు



- కాంటావేసి లారీల కోసం ఎదురుచూపులు
- విపరీతమైన లారీల కొరత
- రోజురోజుకు రైతుల గోస
- వాతావరణంతో భయపడుతున్న రైతులు
- అధికారులు స్పందించాలి. కాంటావేసిన మొక్కజొన్న బస్తాలను తరలించాలి.
- కోరుతున్న మండల రైతులు

**బోనకల్, మే 8 (ప్రజాజ్యోతి):** మండలంలోని మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో మొక్కజొన్నలు కాంటావేసి రైతులు లారీల కోసం ఎదురుచూస్తూ తిప్పలు పడుతున్నారు. కాంటావేసిన బస్తాలను ఎప్పుడు ఎగుమతి చేస్తారో అని రోజురోజుకు లారీల కోసం పడికాపులు కాస్తున్నారు. ఒకవైపు వాతావరణం రోజుకు ఒకరకంగా మారుతుండడంతో మొక్కజొన్న

మిగతా 2 లో...



# రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్

# సమర్థ నిర్వహణతో జిల్లా ఆదర్శంగా నిలవాలి...

- మహిళలు ప్రభుత్వ అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలి
- పాల ఉత్పత్తిని పెంచి, ఇందిరా మహిళా డైరీ లాభదాయకంగా నడిపేందుకు కృషి చేయాలి
- ఎర్రుపాలెం మండలం రాజుపాలెం లో నిర్మిస్తున్న సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని తనిఖీ చేసి, ఇందిరా మహిళా డెయిరీ పరిశీలించిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** లాభంతో కూడిన వ్యాపారం సృష్టించుకొని మరొకరికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని, ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం ఎర్రుపాలెం మండలం, రాజుపాలెం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద నిర్మాణంలో ఉన్న ఒక మెగావాట్ సామర్థ్యపు సోలార్ పవర్ ప్లాంట్ పనుల పురోగతిని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. సౌర విద్యుత్ ప్లాంట్‌లో జరుగుతున్న నిర్మాణ పనులు,

మిగతా 2 లో...

# శతాధిక అవ్వ ఆవేదన.. 'అభయ'మిచ్చిన పొంగులేటి!..

- 72 గంటల్లోనే కదిలిన రెవెన్యూ యంత్రాంగం..
- గోళ్లపాడులో అధికారుల సర్వే..



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** గడిచిన మంగళవారం మంగళగూడెం వేదికగా జరిగిన 'ప్రజా దర్బార్'లో ఓ పండు ముసలి అవ్వ కంటతడి చూసి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మనసు ద్రవించింది. "నీకు నేనున్నా బామ్మా.. ఇది నీ బిడ్డ ప్రభుత్వం" అంటూ ఆయన ఇచ్చిన భరోసా కేవలం మాటలకే పరిమితం కాలేదు.. బుల్లెట్ వేగంతో చేతల్లోకి మారింది. ఆ అభయం ఇచ్చిన 72 గంటలు గడవకముందే శుక్రవారం గోళ్లపాడులో

మిగతా 2 లో...

# నిర్ణిత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- అత్యాధునిక వసతులతో లక్ష్మీపురం లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం
- చదువుతో పాటు క్రీడలను ప్రోత్సహించేలా విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పన
- మధిర నియోజకవర్గం



2 లో...

బోనకల్ మండలం లక్ష్మీపురంలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

## మంత్రి తుమ్మల రాజకీయ ఘట్టానికి 40 ఏండ్లు



(మొదటి పేజీ తరువాయి...)

మంత్రిగా ప్రమాణం చేసి, రాజకీయం ప్రస్థానం ప్రారంభించిన ఆయన మంత్రి పదవిగా ప్రమాణం చేసిన నాటి నుండి అభివృద్ధి ఆయన నినాదంగా,ప్రజలే ఆయన బలంగా పనిచేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎక్కడ చూసినా ఆయన అభివృద్ధి మాత్రమే కనపడేది అని, ప్రజల కోసం ఏమి చేస్తే బాగుంటది అనే ధోరణిలో మాత్రమే ఆలోచించేవారని అన్నారు. బుగ్గపాడు ఫుడ్ పార్క్,వేంసూర్ పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ వస్తుంది అంటే ఆయన పుణ్యమేనని అన్నారు. ఎక్కడ అభివృద్ధి చూసినా ఆయన శిలాఫలకాలే కనిపిస్తాయని, ఆనాడు జలగం వెంగళరావు ఎలా అభివృద్ధి చేశారు,అదే ధోరణి లో మంత్రి తుమ్మల అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఇంకా ముందు ముందు ప్రజలకు మరింత సేవలు చేసేందుకు భగవంతుడు ఆరోగ్యాన్ని, అష్టైశ్వర్యాన్ని కలుగజేయాలని కోరారు. రాజకీయ కుట్రలో భాగంగా టిఆర్ఎస్ పార్టీ వాళ్ళు చేస్తున్న పుకార్లకు ఘాటుగా ఎమ్మెల్యే రాగమయి స్పందించారు. నియోజకవర్గంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి 3500 ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదలకు ఇచ్చి, నిర్మాణాలు పూర్తయి, గృహప్రవేశాలు కూడా అవుతుంటే మట్టి దందా, ఇసుక దందా,చేస్తున్నారని భూములను దోచుకుంటున్నారని నిందలు వేస్తున్నారని, మేము ఇద్దరం డాక్టర్స్ వృత్తి చేసుకుంటే ఇప్పటివరకు కోట్లు సంపాదించుకునే వాళ్లమని, ప్రజల అభివృద్ధి కోసం ఇంట్లో ఉన్న డబ్బు సైతం ఖర్చు పెడుతున్నామని, మాకు పెట్టడం మాత్రమే తెలుసు, తీసుకోవటం తెలియదని అది గమనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నికి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఐదు మండలాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మహిళా యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, డిసిసి నాయకులు, సత్తుపల్లి నియోజకవర్గ సర్పంచ్ లు, ఉప సర్పంచ్లు,కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు అధికంగా పాల్గొన్నారు.

## మొక్కజొన్న రైతులకు తప్పని తిప్పలు

(మొదటి పేజీ తరువాయి...)



రైతులకు తిప్పలు తప్పవని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ ఏదో ఒక రోజు లారీ వస్తే ఒక్కో బస్తాకు 50 నుండి 100 రూపాయల వరకు అదనంగా లోడింగ్ చార్జీలు తీసుకుంటున్నట్లు సమాచారం తెలుస్తుంది.? ప్రభుత్వం ప్రకటించిన గిట్టుబాటు ధర ఉన్నా సరే రైతులకు ఫలితం దక్కడం లేదంటూ ఆందోళన చెందుతున్నారు. రవాణా ఖర్చుల పేరిట భారీగా మోసం జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.? ఇప్పటికే మొక్కజొన్నలు కాంటావేసి రోజులు గడుస్తున్న ఎగుమతి కోసం లారీల కొరతతో రైతులు తీవ్ర నిరాశతో ఉన్నారు. ఒక వైపు వాతావరణ శాఖ భారీ వర్షాలు అంటూ ప్రకటించడంతో రోజురోజుకు రైతుల గోస అగమ్య గోచరంగా ఉన్నదంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. లారీలు ఎప్పుడు వస్తాయా ఎప్పుడు వస్తాయో అంటూ పడిగాపులు కాస్తూ రైతులు నీరసించి పోతున్నారు. దీంతో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల వద్ద గోసపడుతున్నారు. రోజుల తరబడి లారీలు రాకపోవడంతో కాంటావేసిన మొక్కజొన్న బస్తాలు కొనుగోలు కేంద్రాలలో కుప్పలు పడి ఉన్నాయి. దాదాపు 20 రోజులైనా కాంటా వేసిన బస్తాలను తరలించడంలో అధికారులు విఫలమైనట్లు తెలుస్తుంది.? ఎండనక, గాలనక రైతులు కొనుగోలు కేంద్రాల వద్ద పడికాపులు కాస్తు గోస పడుతున్నారు. రైతుల సమస్య ఏనాటికి పరిష్కారమయ్యేను అంటూ రైతులు ఆందోళన చెందుతున్నారు. వర్షం పడితే మా గతి అధోగతి పాలు కావాల్సిందేనా అంటూ రైతులు వాపోతున్నారు. మొక్కజొన్న ఎగుమతి కోసం వారం రోజుల నుండి కాంటావేసిన బస్తాల దగ్గర కాపలా కాస్తున్న రైతుల బాధలు వర్ణనాతీతం. ఎప్పుడు వర్షం వస్తుందా ఎప్పుడు బస్తాలు తడుస్తాయో అనే ఆందోళనతో కొనుగోలు కేంద్రాలలో రైతులు బిక్కుబిక్కుమంటూ కాపలా కాస్తున్నారు. అయినా సరే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కొనుగోలు కేంద్రాలలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 20 రోజులు కావస్తున్న కాంటా వేసిన బస్తాలు మాత్రం ఎగుమతి కాకపోవడంతో రైతులు పడికాపులు కాస్తు నరకయాకతన చూస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాంటావేసిన బస్తాలను తరలించేందుకు కృషి చేయాలని రైతులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

## రాష్ట్రంలో మొట్టమొదటి సోలార్ ప్రాజెక్ట్ సమర్థ నిర్వహణతో జిల్లా ఆదర్శంగా నిలవాలి...

(మొదటి పేజీ తరువాయి...)



సాంకేతిక అంశాలు, విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, ప్రస్తుత పనుల పురోగతిని కలియతిరుగుతూ పరిశీలించారు. ఇంజనీర్స్, ప్లాంట్ నిర్మాణం, భవిష్యత్ విద్యుత్ సరఫరా అంశాలను జిల్లా కలెక్టర్ కు అధికారుల వివరించారు. ఖమ్మం జిల్లా మహిళ సమైక్య సభ్యురాలకు ఫ్లాంట్ నిర్వాహణ, ఆదాయం, వ్యయంబుణం తీర్చడం, పొదుపు, ఇతర మహిళాలకు ఉపాది అదాయం కల్పించడం పై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా పునరుత్పాదక శక్తిని ప్రోత్సహించడంతో పాటు మహిళా సాధికారతకు బలమివ్వడం పథకం యొక్క ముఖ్య లక్ష్యమని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చే త్వరలో ప్రారంభించుకొనే పవర్ ప్లాంట్‌కు అవసరమైన అన్ని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు లేకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలని సూచించారు.ప్లాంట్ నిర్వహణ ఎలా చేయాలనే దానిపై పూర్తి అవగాహన మహిళ సంఘాలకు కల్పించాలని సూచించారు. ప్రాజెక్ట్ పై ఉన్న భయాన్ని పోగొట్టి, నమ్మకం కలిగేట్టు శిక్షణ ఇవ్వాలన్నారు.మండల సమాఖ్యకు రోజువారీ నిర్వహణపై షెడ్యూల్ ఇవ్వాలన్నారు. రిజిష్టర్ల నిర్వహణ, రీడింగ్స్ నమోదు, ప్రతిరోజు చేపట్టాల్సిన పనులపై పూర్తి అవగాహన రావాలన్నారు.సమైక్యలకు ఆదాయ మార్గం ప్రత్యేక దృష్టి పెట్టి సోలార్ ప్యానెల్స్ శుభ్రంగా ఉంచాలని,అన్ని నిర్వహణ జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రాజెక్ట్ ఖర్చులో బ్యాంక్ ఋణ సౌకర్యం కల్పిస్తూ ఇందులో సబ్సిడీ కూడా ప్రభుత్వం ఇస్తుందని కలెక్టర్ అన్నారు. నాలుగు సంవత్సరాల వరకు లోన్ నిర్వహణ ఉంటుందని, ఋణం తీరిన తర్వాత నుండి మహిళా సమైక్య సభ్యులకు ఆదాయం వస్తుందని తెలిపారు. చైతన్య మండలి మహిళా సమాఖ్యలు పదిమందికి ఉపాధి, ఆదాయం కల్పిస్తూ, నిర్వహణను పకడ్బందీగా చేపట్టి, రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఆనతరం ఎర్రుపాలెం మండల కేంద్రంలోని ఇందిరా మహిళా డెయిరి ని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించారు. పాల సేకరించే విధానం, నాణ్యత ప్రమాణాల ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బై ప్రోడక్ట్ (వెన్న, మజ్జిగ, పెరుగు, నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మహిళా శక్తి యూనిట్ ల గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు, చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం,అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచన సరళి రావాలని, తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు నేర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో కొండపల్లి శ్రీరామ్, రెడ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ పి. అజయ్ కుమార్, డిఆర్డీవో ఎపిడి జయశ్రీ, ఏడిఏ విజయచందర్, ఎర్రుపాలెం తహసీల్దారు ఉషాశారద, ఏఎంసి చైర్మన్ బండారు నర్సింహారావు, సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, చైతన్య మహిళా సంఘం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం నిర్మాణం చేపట్టిందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.శుక్రవారం మధిర నియోజకవర్గం వర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. బోనకల్ మండలం లక్ష్మీపురం లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.నిర్మాణ ప్రాంతాలను తిరిగుతూ పనుల నాణ్యతను క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్డు,విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మధిర నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థకు పోటీ ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన మౌళిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.భవిష్యత్తులో ఉత్తమైన చదువు అందించే ఉద్దేశం తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు.అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవతో పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు.సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తాయని నిర్మాణంలో పేదపిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులను పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.త్వరితగతిన వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య,బోనకల్ మండల తహసీల్దారు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## శతాధిక అవ్వ ఆవేదన.. 'అభయ'మిచ్చిన పొంగులేటి!..

(మొదటి పేజీ తరువాయి...)

రెవెన్యూ అధికారులు వాలిపోయారు.

### ››› మంత్రి చొరవ.. బామ్మకు కొండంత అండ..!

గోళ్లపాడుకు చెందిన శతాధిక వృద్ధురాలు వెలుతురు భద్రమ్మ దశాబ్దాలుగా తన భూమి సమస్య పరిష్కారం కాక ఆఫీసుల చుట్టూ తిరుగుతోంది. మంగళవారం జరిగిన ప్రజా దర్బార్‌లో ఆమె తన గోడును మంత్రికి వినిపించుకుంది. భద్రమ్మ దీనస్థితిని గమనించిన మంత్రి పొంగులేటి అక్కడికక్కడే అధికారులను ఆదేశించి.. "ఈ వయసులో ఆ బామ్మను ఇబ్బంది పెట్టవద్దు, వెంటనే క్షేత్రస్థాయికి వెళ్లి పరిష్కారం చూపండి" అని గట్టిగా చెప్పారు. వృద్ధురాలి విన్నపానికి మంత్రి ప్రాధాన్యతనివ్వడం అక్కడి వారందరినీ ఆకట్టుకుంది.



### ››› మూడు రోజుల్లోనే క్షేత్ర స్థాయికి అధికారులు...

మంత్రి ఆదేశించిన 72 గంటల్లోనే రెవెన్యూ అధికారులు రంగంలోకి దిగారు. శుక్రవారం ఉదయం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, సర్వేయర్ సతీష్ రెడ్డి బృందం గోళ్లపాడులోని భద్రమ్మ భూమి వద్దకు చేరుకుని, వివాదంలో ఉన్న భూమిని క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల ప్రకారం ఉండాల్సిన సరిహద్దులను సరిపోల్చారు. ఏళ్ల తరబడి ఎందుకు పెండింగ్‌లో ఉందనే కోణంలో పూర్తి వివరాలు సేకరించారు.

### ››› మంత్రి మాట.. ప్రజల్లో కోటి ఆశలు..!

మంత్రి హామీ ఇస్తే అధికారులు ఎంత వేగంగా స్పందిస్తారో ఈ ఘటనతో స్పష్టమైంది. బామ్మ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు అడుగులు వేయడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఓ పక్క 104 ఏళ్ల వయసులో భద్రమ్మ చూపుతున్న పట్టుదల, మరోపక్క సామాన్యుల కోసం మంత్రి చూపుతున్న చొరవ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారాయి. ప్రస్తుతం విచారణ ప్రక్రియ వేగవంతం కావడంతో, త్వరలోనే తన భూమికి శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భద్రమ్మ ఆశాభావం వ్యక్తం చేస్తుంది.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందాలి

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి
- సిరిపురంలో జూనియర్ కాలేజ్ ఐటిఐ, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులపై అధికారులకు దిశానిర్దేశం
- మధిర జూనియర్, డిగ్రీ కాలేజీ భవనాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- మధిర ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని తనిఖీ చేసి, మధిర లోని వివిధ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు.శుక్రవారం మధిర నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మధిర పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, ఎల్.డి.ఆర్.ఎం. రూమ్, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, రేడియాలజీ బ్లాక్, ఓపి రూమ్ లను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. ఎమర్జెన్సీ వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో రోగులకు రెగ్యులర్ గా అందుతున్న భోజనం నాణ్యత అంశాలను రోగులతో మాట్లాడి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు.అంతకు ముందు మధిర మండలం కేంద్రంలో నూతనంగా మూడు కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కాలేజ్, నాలుగు కోట్ల అంచనా వ్యయంతో ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ అదనపు భవనం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఆనతరం మధిర మండలంలోని సిరిపురం గ్రామంలో నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం నిర్మాణ పనులు, ఐటిఐ భవనం, ఏఐటీసీ సెంటర్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని,సమస్యలుంటే పై అధికారుల దృష్టికి తేవాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో పూర్తి సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మధిర తహసీల్దారు రాంబాబు, విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీలో చలివేంద్రలు ప్రారంభం




**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కార్యాలయం, నాయుడుపేట సెంటర్, వరంగల్ ఎక్స్ రోడ్ మరియు 12వ డివిజన్ వెంకటగిరి ఎక్స్ రోడ్ వద్ద వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఏదులాపురం మున్సిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత మరియు మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎండల తీవ్రత రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రయాణికులు, కార్మికులు, స్థానిక ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, 12వ డివిజన్ కౌన్సిలర్ బైరు కోటేశ్వరరావు, ఏడవ డివిజన్ కౌన్సిలర్ బుర్ర మహేష్‌యాదవ్,వెంకటగిరి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కందుకూరి వెంకటనారాయణ, సంఘాని వెంకటేష్, గోగుల శ్రీనివాసరావు, బైరు ఉపేందర్, జాఫర్, యాసీన్, శ్రీనివాస్, సత్యనారాయణ, పుల్లయ్య డివిజన్ సెక్రెటరీ కిరణ్,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు , పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లను రైతులకు భారం లేకుండా చేయాలి

- సుబాబుల్,జామాయిల్, పామాయిల్ తోటల్లో ఉన్న విద్యుత్ లైన్లు ప్రభుత్వమే స్పిటింగ్ చేయాలి
- ఖమ్మం జిల్లా విద్యుత్ ఎస్ ఈ శ్రీనివాసాచారి కి తెలంగాణ రైతు సంఘం వినతి



**బోనకల్, మే 8 (ప్రజా జ్యోతి ):** రైతులు దీర్ఘకాలం ఉండే పంటలు ముఖ్యం గా సుబాబుల్ జామాయిల్ పామాయిల్ తోటలు సాగు చేయడం వాటి ఎత్తు ఎదిగేందుకు అవకాశం ఉండటం వల్ల ఆ పంటలు మధ్య లో నుండి విద్యుత్ లైన్లు వెళ్ళడం వల్ల సాగు చేసిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. సుబాబుల్ జామాయిల్ పామాయిల్ తోటల్లో ఉన్న విద్యుత్ లైన్లు రైతులపై భారం పడకుండా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, మధిర డివిజన్ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ... రైతులు డబ్బులు చెల్లించడం కరెంట్ లైన్ మార్పు కి. అయే ఖర్చు రైతులు భరించాల్సి వస్తుంది అని అలాకాకుండా ప్రభుత్వం రైతుల పై భారం పడకుండా మార్చాలని డిమాండ్ చేశారు. ఎస్ ఈ శ్రీనివాసాచారి మాట్లాడుతూ...రైతులు అభిప్రాయం ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, రావినూతల ఉపసర్పంచ్ దొండ పాటి సత్యనారాయణ, తెలంగాణ గిరిజన సంఘం నాయకులు గుగులోత్ పంతు, సిఐటియు మండల కన్వీనర్ గుగులోతు నరేష్, సిపిఎం సీనియర్ నాయకులు డాక్టర్ గోపి, ఏసు పోగు బాబు, బానోతు నాగేశ్వరరావు, కృష్ణ, రావినూతల రైతులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా పై పోలీసులు ఉక్కు పాదం

- అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేపడితే కఠిన చర్యలు
- బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న



**బోనకల్, మే 8 (ప్రజా జ్యోతి):** అక్రమ ఇసుక రవాణాపై బోనకల్ పోలీసులు ఉక్కు పాదం మోపారు. ఆంధ్ర నుండి తెలంగాణకు అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ను శుక్రవారం తెల్లవారుజామున బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తన సిబ్బందితో వెళ్లి అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ కృష్ణాజిల్లా పోలంపల్లి నుండి మండల పరిధిలోని చొప్పకట్ల పాలెం వైపు వెళ్తున్న ఏపీ 39 డబ్ల్యూ ఎల్ 9617 ట్రాక్టర్ను ఇంజన్, ఇసుకతో నింపిన ఏపీ 39 డబ్ల్యూ క్యూ 68 36 ట్రాక్టర్ ట్రక్కు ను బోనకల్ పోలీసులు అడ్డగించి పట్టుకున్నారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇంజను, ట్రక్కు వేర్వేరుగా ఉండడంతో ట్రాక్టర్ డ్రైవర్ సరైన పత్రాలు చూపించకపోవడంతో పోలీసులు అట్టి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ట్రాక్టర్ డ్రైవర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు బోనకల్ ఎస్సై పొదిలి వెంకన్న తెలిపారు. అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## మంత్రి పొంగులేటి దంపతుల వివాహ వార్షికోత్సవం

- బాటసారుల దాహం తీర్చిన పిఎస్ఆర్ యూత్ నాయకులు



**కల్లూరు మే 0 8 : ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాధవి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా పి ఎస్ ఆర్ యూత్ నాయకుడు, పి ఎస్ ఆర్ సోషల్ మీడియా వింగ్ కల్లూరు ఇన్‌ఛార్జ్ ధరావత్ రవికుమార్ సహా కాంగ్రెస్ శ్రేణులు కల్లూరు ప్రధాన రహదారి, మధిర రోడ్డులో బాటసారులకు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి దంపతులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని, రాజకీయంగా మరింత ఉన్నత స్థానానికి చేరాలని అతిథులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, ఏఎంసి చైర్మన్ బాగా నీరజ ప్రభాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసుమర్తి, పటణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్, కల్లూరు కౌన్సిలర్లు, ఉబ్బన రాంబాబు, యాస నాగమణి శ్రీకాంత్, దాసరి సుధారాణి, మండల నాయకులు శీలం కృష్ణారెడ్డి, పరిమి భరత్ సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బజారు కుటుంబానికి మువ్వా పరామర్శ



**సత్తుపల్లి మే08(ప్రజా జ్యోతి )**పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామానికి చెందిన ఇటుకల తయారు చేసే బజారు,ఇటీవల సెల్ఫ్ యాక్సిడెంట్, ట్రాక్టర్ పడిపోయి బజారు మృతి చెందినాడు. విషయం తెలుసు కున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు వారి స్వగృహానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి,ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చి, ధైర్యంగా ఉండాలని పలు సూచనలు,సలహాలు అందించారు. ఆయన వెంట రామకృష్ణ,పొంగులేటి అభిమానులు, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ ఎదులాపురం స్టేజి వద్ద గుర్తు తెలియని వాహనం యువకుడ్ని ఢీ కొట్టి వెళ్ళింది వివరాలకు వెళితే ఎదులపురం మున్సిపాలిటీ 31వ వార్డ్ చెందిన కొండ ఉప్పలయ్య కుమారుడు కొండా అజిత్ గా 26 వయస్సు గుర్తించడం జరిగింది . రాత్రి సమయంలో రోడ్డు దాటుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టిందని స్థానికులు చెబుతున్నారు యువకుడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడని స్థానికులు వెంటనే యువకుల్ని గుర్తించి పోలీసులకు సమాచార ఇవ్వడంతో వారు అన్నం సేవ ఫౌండేషన్ కి సమాచారాన్ని చెప్పడంతో వారు వెంటనే వచ్చి మృతి చెందిన అజయ్ డెడ్ బాడీని ప్రభుత్వ ఆసుపత్రికి మార్చురీ తరలించడం జరిగింది విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు చేతికొచ్చిన కొడుకు ప్రాణకోల్పోయాడని కన్నీరు మున్నీరుగా విలపించడం జరిగింది.

## రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు

- **విద్యుత్ శాఖ ఏడిఈ వై వి ఆనంద్ కుమార్**



**బోనకల్, మే 8(ప్రజా జ్యోతి):** మండలంలోనీ రైతులు పొలాల్లో ఉన్న పంట అవశేషాలను కాల్చవద్దని విద్యుత్ శాఖ ఏడిఈ వై వి ఆనంద్ కుమార్ అన్నారు. పంట అవశేషాలను కాల్చడం వలన వాటి నిప్పు భారీ చెట్ల మొదలు అంటుకొని, ఇటీవల వచ్చిన గాలి దుమా రం వలన, అవి విరిగి విద్యుత్ స్థంబాలు, లైన్ల మీద పడి విద్యుత్ శాఖ కి తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. దీనితో మండలంలో విద్యు త్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని అన్నారు. విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడటం వల్ల మండే ఎండలలో మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. పంట అవశేషాలను కాల్చడం వలన ఆ మంటలు విద్యుత్ తీగలకు అంటుకునే ప్రమాదం ఉన్నదని అన్నారు. ఆ మంటలతో అనుకోని ప్రమాదాలు కూడా సంభవించవచ్చునని, కావున మండలంలోని రైతు సోదరులందరూ విద్యుత్ శాఖ వారికి సహకరించి పంట అవశేషాలను కాల్చకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పంట విశేషాలను కాల్చడంతో ఎటువంటి ప్రమాదం జరిగిన దానికి విద్యుత్ శాఖ వారు బాధ్యత వహించరని తెలియజేశారు. మండల రైతు సోదరులందరూ విద్యుత్ శాఖ వారు చెప్పినట్టు పంట అవశేషాలను కాల్చకుండా సహకరించాలని అన్నారు.

# రక్తదానంపై మా సహకారం ఉంటుంది

- **ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం**
- **సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ తలసేమియా దినోత్సవం**







**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం ఎక్కించడం ముఖ్యం. రక్తదానం విషయంలో మా సహకారం ఉంటుంది' అని ఏసీపీ రమణమూర్తి, ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం అన్నారు. ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని శుక్రవారం సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మంలోని ఓ హోటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ సంకల్ప స్వచ్ఛంద సంస్థతో తనకు అనుబంధం ఉందని,తలసేమియా పిల్లల కోసం సంకల్ప స్వచ్ఛంద సంస్థకు పలుమార్లు రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.భవిష్యత్తులో కూడా శిబరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు.తలసేమియా చిన్నారులకు రక్తం కావాలంటే పోలీస్ శాఖ తరుపున తాము సహకరిస్తామని పేర్కొన్నారు. ఐఎంఏ అధ్యక్షురాలు రెహానాబేగం మాట్లాడుతూ తలసేమియా చిన్నారులు జీవితంలో మంచిగా చదువుకుని, ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రక్తదానంతోపాటు ఇతర ఏ అంశంలోనైనా తమ సహకారం పిల్లలకు ఉంటుందని పేర్కొన్నారు. తలసేమియా అనేది జన్యుపరమైన వ్యాధి అని, దీనిని దృష్టిలో పెట్టుకుని గర్భిణిలు రొటీన్ హిమోగ్లోబిన్,ఎలక్ట్రోఫ్లోరోసిస్ టెస్ట్ చేయించుకోవాలని సూచించారు. దీని వల్ల మనది ఏ రకమైన హిమోగ్లోబిన్ అనేది తెలుస్తుందని,ఈ టెస్టుకు ఎక్కువ డబ్బులు కూడా ఖర్చు కావని తెలిపారు.పెళ్లికి ముందు కూడా స్క్రీనింగ్ చేయించుకోవాలని తెలిపారు.ఏఆర్ ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ చిన్నారులను మాములు మనుషులుగానే చూడాలని, వారికి అవసరమైన మందులు, రక్తం అందిస్తూనే వారిలో ఉన్న ప్రతిభను వెలికితీయాలని అన్నారు.ఇందుకు తల్లిదండ్రుల పాత్ర కీలకమని అన్నారు. చిన్నారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన 'వివాహానికి ముందు హెచ్‌బిఏ2 టెస్ట్' స్కిట్ ఆకట్టుకుంది. అలాగే చిన్నారులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. చిన్నారులకు అవసరమైన రక్తదానం,చికిత్సలకు ఆర్థికసాయం చేసిన దాతలను సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.తలసేమియా వ్యాది రహిత సమాజ నిర్మాణం కోసం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సంస్థతో కలిసి పని చేస్తామని టీఎంసీ జి.సుజాత రాణి అన్నారు.సంస్థ ఫౌండర్ ప్రొద్దుటూరి అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, సతీష్ నారాయణ చౌదరి, మానస, బివిఎన్ కృష్ణ,నరేష్,లక్ష్మీదీపా,శ్రావణి, మెప్మా ఖమ్మం సీవో ద్రౌపది, సంస్థ బాధ్యులు పి.పావని,పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్,పి.వంశీ కిరిటీ, పి.ప్రియ, అనురాధ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వీరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

- **సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని**
- **పార్టీ ఓయోధుడిని కోల్పోయింది**
- **రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని,నున్నా**





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**మేడిద వీరారెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మేడిద వీరారెడ్డి(82) అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందారు. వీరారెడ్డి మృతదేహాన్ని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం,రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు,నున్నా నాగేశ్వరరావు సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ...పార్టీ కష్ట కాలంలో కూడా పార్టీకి అండగా ఉన్న వ్యక్తి వీరారెడ్డి అన్నారు. ఉద్యమంలో,జీవితంలో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఎత్తిన ఎర్రజెండాను వీడలేదని తెలిపారు.నేటి యువత వీరారెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని,నున్నా మాట్లాడుతూ వీరారెడ్డి సీపీఎం పార్టీకి చేసిన సేవలను కొనియాడారు.పార్టీ ఓ యోధుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తంచేశారు.వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు సహకారంగా ఉంటుందన్నారు.చివరి క్షణం వరకు పార్టీ అభ్యున్నతి గురించి ఆలోచించిన మహోన్నత వ్యక్తి వీరారెడ్డి అన్నారు.వీరారెడ్డి చివరి కోరికలో కూడా తన ఔన్నత్యాన్ని చూపారని,తాను మరణిస్తే మృతదేహంపై ప్రజా నాయకుడు తమ్మినేని మాత్రమే ఎర్రజెండా కప్పాలని కోరుకున్నారని ఆయన కోరిక మేరకే తమ్మినేనికి ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా ప్రత్యేకంగా వచ్చి వీరారెడ్డి మృతదేహంపై జెండా కప్పారని కార్యకర్తలకు తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు,ఓ కుమార్తె ఉన్నారు.వీరారెడ్డి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,జిల్లా నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,నంద్ర ప్రసాద్, షేక్ బషీరుద్దీన్,సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్,వార్డు కౌన్సిలర్లు ఉరడీ హైమావతి,గూదే మల్లయ్య,సీపీఎం నాయకులు వేగినాటి విజయ్ కుమార్,నందిగామ కృష్ణ,పీ.మోహన్ రావు,చావా నాగేశ్వరరావు,కొండం కరుణాకర్,కారుమంచి గురవయ్య,అద్దంకి తిరుమలయ్య, ఏటుకూరి ప్రసాదరావు,యండపల్లి వెంకటరామయ్య, వేగినాటి వెంకటనారాయణ, పుచ్చకాయల నాగేశ్వరరావు, చామకూరి రవీందర్,తుమ్మల సురేష్, జక్కంపూడి నాగేశ్వరరావు, రెంటాల నాగేశ్వరరావు, దండుగల ఉపేందర్, కట్టెకొల రాములు,మునగాల లాల్ బాబు,మద్ది వెంకటరెడ్డి,నాగాచారి, కాసాని యాకయ్య, గౌరిశెట్టి రామ నరసయ్య,సీపీఐ జిల్లా నాయకులు లింగా వెంకట నారాయణ,బీఆర్ఎస్ నాయకులు దుంపల నాగరాజు తదితరులు ఉన్నారు.

# నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి

- రైతు పోరాట కమిటీ నాయకులు దివ్వెల వీరయ్య






**మధిర ప్రజా జ్యోతి** మండల ఆత్కూర్ సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద లో నష్ట పోయిన బాధిత రైతులకు సత్వరమే వంద శాతం పరిహారం ఇన్సూరెన్స్ కంపెనీ చెల్లించే విధంగా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రైతులు అవసరాలకు ఆర్థిక సహాయం అందించాలి అని బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దీవేల వీరయ్య, కో కన్వీనర్, పడకండి మురళి డిమాండ్ చేశారు, సాయి బాలాజీ కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాద బాధిత రైతులు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు, మధిర తాసిల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతుల పోరాట కమిటీ కన్వీనర్ దివ్వెల వీరయ్య, పడకంటి మురళి మాట్లాడుతూ రైతులు గత వ్యవసాయ సీజన్లో మిర్చి ధర తక్కువ ఉండటంతో ధర పెరుగుతుందని ఆశతో కోల్డ్ స్టోరేజీలో మిర్చి నిల్వ పెట్టారని అగ్ని ప్రమాదం మూలంగా రైతులు సర్వం కోల్పోయిన పరిస్థితి ఏర్పడిందని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని రైతులకు 100% ఇన్సూరెన్స్ వచ్చే విధంగా సహాయవ అందించాలని డిమాండ్ చేశారు తక్షణం రైతు అవసరాలకు రాష్ట్రప్రభుత్వం క్వింటాకు 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించి రైతులు మాదుకోవాలని విజ్ఞప్తి చేశారు గత సీజన్లో 11 వేల రూపాయల ధర ఉండటంతో రైతులు పెట్టిన పెట్టుబడి తిరుగు రాదని అప్పులు తెచ్చుకుని కుటుంబాలు పోషించుకున్న పరిస్థితి ఉందని మార్చి 20 న 19500 ధర క్వింటాలకు పలకటంతో మిర్చి అమ్ముకొని అప్పులు తీర్చుకుందాం అని ఆశతో కోల్డ్ స్టోరేజ్ కి వెళ్ళిన రైతులకు అగ్ని ప్రమాదంలో తమ కళ్ళ ఎదుటే మిర్చి పంట కాలి బూడిదైపోయి ఆశలు ఆవిరి అయిపోయిన దుస్థితి ఎదురైందని రైతులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబ అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సాయం చేయాలని ఇన్సూరెన్స్ కంపెనీ నుంచి 100% పరిహారం ఇప్పించేందుకు అధికార యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో , తేలప్రోలు రాధాకృష్ణబాధిత రైతులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్

- రైతులకు పలు సూచనలు చేసిన తాసిల్దార్



**కారేపల్లి, మే 8, ప్రజా జ్యోతి :** సింగరేణి మండలం మాధారంలో నిర్వహిస్తున్న కారేపల్లిసోసైటీ ద్వారా నిర్వహిస్తున్న మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సింగరేణి తహసీల్ధార్ ఓరుగంటి వెంకటేశ్వర్లు శుక్రవారం తనిఖీ చేశారు. ఆకాల వర్షాలు, గాలి దుమారాల నైపధ్యంలో తహసీల్ధార్ మాదారం కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. వర్షాలకు పంట తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. టార్పలిన్ లేని రైతులకు కొనుగోలు కేంద్రం ద్వారా కొన్ని టార్పలిన్ అందుబాటులు ఉన్నాయని వాటిని వినియోగించుకోవాలని కోరారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ ప్రత్యేక చొరవతో ప్రారంభించిన అప్పాయిగూడెం మొక్కజొన్న స్టాక్ పాయింట్ మండలం రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. దానిని వినియోగించుకోని కల్లాల్లో ఉన్న మొక్కజొన్న పంటను తరలింపుకు సోసైటీ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. తహసీల్ధార్ వెంట సోసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, ఆర్ ఐ డి. జగదీశ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కిలారి అప్పారావు, రైతులు కోయశేషయ్య, భూక్య లాలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ నుంచి అక్రమంగా ఇసుక రవాణా

- కల్లూరు లో ట్రాక్టర్ పట్టివేత యజమానిపై కేసు

**కల్లూరు మే 08 : ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా తెలంగాణలోకి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం ఉదయం సుమారు 09:30 గంటలకు కల్లూరు మండలం మర్లపాడు గ్రామ శివారులో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో AP-39-EM-3492 నంబర్ గల మహేంద్ర ట్రాక్టర్ ఇంజన్ మరియు AP-16-CE-7937 నంబర్ గల ట్రక్కులో సుమారు 4 టన్నుల ఇసుక లోడుతో అనుమతి లేకుండా తెలంగాణ లోకి ప్రవేశించినట్లు గుర్తించారు. వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి రవాణా పర్మిషన్లు లేవని తేలింది. వాహన యజమాని కమ్ డ్రైవర్‌ను విచారించగా గొల్లమందల వెంకటేశ్వరరావు, తండ్రి కృష్ణయ్య, వయసు 42 సంవత్సరాలు, నివాసం లింగాల గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, ఏపీగా గుర్తించారు. నిందితుడు పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం, ఏపీలో ఇసుక అమ్మితే టన్నుకు కేవలం రూ.600/- మాత్రమే వస్తోంది. బార్డర్‌లోని తెలంగాణ కల్లూరులో అయితే టన్నుకు రూ.1500-2000 వరకు ధర పలుకుతోందని అక్కడికి తీసుకొచ్చాను అని వెల్లడించాడు. అంతర్రాష్ట్ర అనుమతి లేకుండా ఇసుక రవాణా చేయడం నేరం కావడంతో పోలీసులు ట్రాక్టర్ ట్రక్కును 4 టన్నుల ఇసుకతో సహా సీజ్ చేశారు. నిందితుడిపై సంబంధిత చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వేజండ్ల సాయి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం






**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని కంద్రిక గ్రామంలో ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, వేజండ్ల సాయి ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . దాదాపు 60 మందికి పై గా వృద్ధులు మరియు గ్రామస్తులు పాల్గొని కంటి , గుండె మరియు ఫుల్ బాడీ చెకప్ లు చేయించుకోవడం జరిగింది, ఈ యొక్క వైద్య శిబిరంలో నవ శకం అధ్యక్షు లు మేకల రమేష్ గ్రామ సర్పంచ్ భూక్య రాము, గ్రామ ఉపసర్పంచ్, వేజండ్ల శ్రీనివాసరావు, గ్రామ సెక్రెటరీ సైదా రెడ్డి గ్రామ పాలకవర్గం, తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## షాపుల వేలంపాట నిర్వహణ

- కొబ్బరి చిప్పలు, టెంట్ హౌస్ వేలం వాయిదా
- మే 18నవేలంపాట..బకాయి చెల్లించని షాప్ సీజ్




**కారేపల్లి, మే 8, ప్రజాజ్యోతి:** సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల కోట మైసమ్మ దేవాలయ ప్రాంగణము నందు శుక్రవారం నిర్వహించిన వేలం పాటలకు కొబ్బరి చిప్పలు టెంట్ హౌస్ వేలంపాటకు సంబంధించి పాటదారులు ఎవరు రాకపోవడంతో మే 18 వ తేదీకి వాయిదా వేసామని దేవాదాయ శాఖ ఈఓ వేణుగోపాలచార్యులు తెలిపారు. టెంటు సామాన్లు సప్లై చేసుకొనుటకు కొబ్బరి చిప్పలు పోగు చేసుకొనుటకు ఒక సంవత్సరం పాటు లీజునకు, ఆలయ ప్రాంగణంలో గల షాపుల లీజు సంవత్సరంనకు వేలంపాటలు నిర్వహించారు. దుకాణాలకు సంబంధించి ముగ్గురు పాట దారులు డిపాజిట్ చెల్లించడంతో గత సంవత్సరం కంటే 10 శాతం కిరాయి పెంచి వారికి అప్పగించారు. అయితే రెండో షాప్ కు సంబంధించి సంబంధిత దుకాణ యజమాని11 వేల రూపాయలకు పైగా బకాయి ఉండటంతో ఆ షాపుకు ఎండోమెంట్ ఈవో సిబ్బంది సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో గల ఏడు దుకాణాలకు సంబంధించి మూడు దుకాణాలు సంబంధిత డిపాజిట్ దారులకు కేటాయించామని మిగతావి మే 18వ తేదీన బహిరంగ వేలం ఇస్తామన్నారు. నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది పగడాల మోహన కృష్ణ పర్సా లలిత సాయి, మూడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కలకోటలో నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- ప్రారంభించిన పిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్

**బోనకల్, మే 8 (ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కలకోట గ్రామపంచాయతీలో శుక్రవారం ఉదయం యంగల ఆనందరావు, మరియమ్మ, యంగల కళ్యాణ్, మౌనిక లచే నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ గృహాన్ని తెలంగాణ పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్,కలకోట సర్పంచ్ పైడిపల్లి అనిత,స్థానిక దైవ సేవకులు సదానంద్ పాల్, అనూషపాల్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పైడిపల్లి మాట్లాడుతూ.. నిరుపేదలకు పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలు వారి అభ్యున్నతికి తోడ్పాటున అందిస్తాయని అయన అన్నారు. ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సిఫారసు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా మొదటి విడత నిర్మాణం పూర్తిచేసుకొన్న ఇందిరమ్మ గృహాలు లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారనీ ఆయన అన్నారు. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతాయని, పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు.



## నేడు విద్యుత్ సరఫరా అంతరాయం

- వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఏదులాపురం: 33/11 కేవీ గుర్రాలపాడు సబ్ స్టేషన్ పరిధిలోని 11 కేవీ వెంకటగిరి ఇండస్ట్రియల్ ఫీడర్ లో నిర్వహణ పనులు చేపట్టనున్నట్లు ఏఈ జే. ప్రభాకర్ రావు తెలిపారు. నేడు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహణ పనులు కొనసాగనున్నందున వెంకటగిరి ఇండస్ట్రీస్, తెల్దారపల్లి ఇండస్ట్రీస్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు.కాబట్టి గృహ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఏదులాపురం ఏ ఈ జే. ప్రభాకర్ రావు,కోరారు.

# కల్లూరు రెవెన్యూ అంశాలపై సబ్-కలెక్టర్ సమీక్ష

- **పెండింగ్ సమస్యల సత్వర పరిష్కారానికి ఆదేశం**



**కల్లూరు, మే 08 : ప్రజా జ్యోతి** గురువారం కల్లూరు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ శాఖకు సంబంధించిన కీలక అంశాలపై కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్లాట్లు భూభారతి రెవెన్యూ సదస్సుల నిర్వహణ, సాదాబైనామా క్రమబద్ధీకరణ పురోగతి, ప్రజల నుండి అందిన ఫిర్యాదు దరఖాస్తులు, మీ సేవా ధృవపత్రాల జారీ, ఎన్నికల క్లెయిమ్స్ పరిష్కారం, ప్రభుత్వ భూముల ఆక్రమణలు, పీపీసీ కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై లోతుగా చర్చించారు. ఈ సందర్భంగా సబ్-కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు క్షేత్ర స్థాయిలో సమన్వయంతో పనిచేసి పెండింగ్‌లో ఉన్న అన్ని అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలకు సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం నిర్లక్ష్యం ఉండకూడదని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఎన్నికల సంబంధిత క్లెయిమ్స్‌ను నిబంధనల ప్రకారం వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే మీ సేవా దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించి, భూ భారతి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, వీఆర్వోలు తదితర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవిలో పశువుల సంరక్షణ- పశు వైద్య శిబిరం....






**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరు పాడు గ్రామంలో""ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక""లో భాగంగా పశు వైద్య శిబిరం మరియు దూడల ర్యాలీ, రైతులతో సమావేశం నిర్వహించడం జరిగినది. ఇట్టి పశు వైద్య శిబిరాన్ని ఖమ్మం జిల్లా"పశు వైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధికారి(జాయింట్ డైరెక్టర్)""డా. బోడేపూడి పురంధర్ గారు ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో 56 పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు,13 పశువులకు సాధారణ పశు వైద్య చికిత్సలు,90 దూడలకు నట్టల నివారణ మందులు త్రాగించడం జరిగినది. మరియు రైతులకు సబ్సిడీపై పశుగ్రాస విత్తనాలు , ఉచితంగా మందులు మరియు మినరల్ మిక్చర్ అందించడం జరిగినది . ఇట్టి కార్యక్రమంలో జేడీ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎండాకాలంలో పశువులకు చల్లని తాగునీరు అందుబాటులో ఉంచాలని, నీడలో కట్టివేయాలని, పశువులను ఉదయం పూట మేతకు వదలాలని, సరియైన దాణా మరియు మినరల్ మిక్సర్ అందించాలని, పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరడం జరిగినది.. ఇట్టి కార్యక్రమంలో ఎం వెంకటాయ పాలెం డాక్టర్ డా.ఎ జగ్గులాల్ పశు వైద్య సేవలు అందించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మరియు తల్లంపాడు పశువైద్యాధికారులు డాక్టర్ .అనంతు హరీష్, డా.టీ సమీరా మరియు పశు వైద్య సిబ్బంది జీవన్ బాబు ,రవికుమార్, కాజా పాషా, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, ఈశ్వర్ వీరబాబు ,అలీ, వినయ్ ,శీను, సందీప్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

## రైతులు ఎవరు అధైర్య పడవద్దు ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- **సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్ మోహన్ రెడ్డి**



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** ములుగుమాడు సొసైటీ పరిధిలోని రామన్నపాలెం ఇనగాలి ములుగుమాడు మూడు గ్రామాల రైతులు ఎవరు అధైర్య పడవద్దని మీరు ఆరుగాలాలు కష్టపడి పండించిన ప్రతి గింజను సొసైటీ ద్వారా కొనుగోలు చేస్తామని ఈ విషయంపై మిల్లర్లతో మాట్లాడి వారి దగ్గర నుండి హామీ తీసుకున్నామని రైతులకు ప్రభుత్వం నుంచి రావాల్సిన సబ్సిడీని అందజేస్తామని పంటను పండించిన రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని దళారుల మధ్యవర్తుల మాటలు విని మోసపోవద్దని ప్రభుత్వమే వడ్లను కొనుగోలు చేస్తుందని ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ములుగుమాడు సొసైటీ చైర్మన్ మదన్ మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పి ఆర్ టి యు నాయకులు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని ఎంపీపీ ఎస్ సఖినవీడులో ఎస్ జీ టీ గా పనిచేస్తున్న 2024 డీఎస్సీ నూతన ఉపాధ్యాయులు వెన్నపూస శ్రీనివాసరెడ్డి వివాహ కార్యక్రమానికి (ఎస్ ఆర్ కన్వెన్షన్ మధిర) హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రంగారావు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రవికుమార్ నాగరాజు రాష్ట్ర కార్యదర్శి జంగా గురునాథరెడ్డి ఎర్రుపాలెం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మదన్ మోహన్ రెడ్డి బాబురావు మధిర మండల అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి మరియు
జిల్లా మండల కార్యవర్గ సభ్యులు.



## కల్లూరు ఏసీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

- **స్వాగతం పలికిన ఏసిపి వసుంధర యాదవ్ ఐపిఎస్**





**సత్తుపల్లి మే08(ప్రజా జ్యోతి )** ఇటీవల నూతనంగా నిర్మించిన కల్లూరు ఏసీపీ కార్యాలయం ప్రారంభించేందుకు విచ్చేసిన కమిషనర్ సునీల్ దత్ ను సత్తుపల్లి కి చేరుకున్న పోలీస్ కమిషనర్ కు ముందుగా ఏసీపీ వసుంధర యాదవ్ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందన స్వీకరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించే లక్ష్యంతో,ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో గల సత్తుపల్లిలో ఆధునిక సదుపాయాలతో, సౌకర్యవంతమైన వాతావరణంలో ఏసీపీ కార్యాలయాన్ని పునర్నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఏసీపీ కార్యాలయాల ఆధునీకరణ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించడం,కేసుల దర్యాప్తును వేగవంతం చేయడం, సైబర్ నేరాల కట్టడికి మరింత కృషి, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, మాదకద్రవ్యాల కట్టడికి పటిష్టమైన చర్యలు చెప్పట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్ )రామానుజం, ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి, సిఐ ముత్తులింగం, కల్లూరు డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ గోదాం తనిఖీ చేసిన ఏఎంసి దోమ

- **రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం**





**సత్తుపల్లి మే08(ప్రజా జ్యోతి )** రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, ఎవరు ఆధైర్యపడవద్దని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. శుక్రవారం వేంసూర్ మండల పరిధిలోని కల్లూరు గూడెం మార్కెట్ కమిటీ, గోదాంను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న దిగుమతులపై రైతులు అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డ్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అధికారులకు సూచించారు. రైతుల సమస్యలను తెలుసుకొని, వెంటనే తగిన పరిష్కారం, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశించారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ రైతులకు అనుకూలంగా ఉంటుందని, ఏ ఒక్క రైతు ఇబ్బంది పడకూడదని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం కట్టుబడి ఉందని, మనకు అండగా మంత్రులు,శాసన సభ్యురాలు ఉన్నారని రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ అధికారులు, సిబ్బంది, రైతులు ఉన్నారు.